@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || శుక్రవారం 07, జూన్ 2024 || పేజీలు: 04



## కాంగ్రెస్‌లోకి 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

- పార్టీ మారేందుకు ముఖ్య నేతలతో మంతనాలు
- సీఎం రేవంత్, వేం నరేందర్‌తో సంప్రదింపులు
- నెలాఖరులోగా ఫిరాయింపు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్ 06:

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల పర్వం మొదలుకానుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసన సభ్యులు కాంగ్రెసలోకి వెళ్లేందుకు మంతనాలు ప్రారంభించారు. వచ్చే ఐదేళ్ల పాటు సౌకర్యంగా ఉండే ఆలోచనతో కొందరు పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అధికార పార్టీ ముఖ్యులతో అంతర్గత సంప్రదింపులు, చర్చలు సాగిస్తున్నారు. అటు నుంచి అనుమతి లభించినదే తడవుగా జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇలా 10 మందికి పైగా గులాబీ ఎమ్మెల్యేలు కాంగ్రెసతో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. వీరంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో చర్చల్లో ఉన్నారు. మిగతా 2లో..







## స్టాక్ మార్కెట్ కుంభకోణంలో మోదీ, షా..

### రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.30లక్షల కోట్ల నష్టం



- ఎన్నికల సమయంలో పెట్టుబడి సలహాలు ఎందుకిచ్చారు?
- బీజేపీకి మెజార్టీ రాదని తెలిసినా షేర్లు కొనాలని ఎందుకు సూచించారు?
- 200 నుంచి 220 సీట్లు వస్తాయని నిఘా సంస్థలు చెప్పడం నిజం కాదా?
- తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాల వెనుక గుట్టు ఏమిటి?
- బీజేపీకి, విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య సంబంధం ఏమిటి?
- జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలి
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

2



## ఇక సింగరేణిని పరుగులు పెట్టిద్దాం

- ప్రైవేటుతో పోటీపడేలా చేద్దాం
- అధికారులకు సిఎండి బలరామ్ సూచన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్6:

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై సింగరేణిలో పాలన పరుగులు పెట్టాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం సూచించారు. కోడ్ నేపథ్యంలో నిలిచిన సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగులకు మిగతా 2లో..




## హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

- ప్రధాన రహదారులపై నిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ జామ్..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్6:

గురువారం సాయంత్రి నుంచి హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మిగతా 2లో..



## కంగనకు చెంపదెబ్బ

- చండీగఢ్ విమానాశ్రయంలో అనూహ్య ఘటన
- వెనువెంటనే ఆ మహిళా కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ:

ఢిల్లీకి వెళ్లేందుకు గురువారం చండీగఢ్ విమానాశ్రయానికి వచ్చిన బాలీవుడ్ నటి, మండీ నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు చేదు అనుభవం ఎదురైంది. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) మహిళా కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్ ఆమెను చెంపదెబ్బ కొట్టారు. ఈ అనూహ్య ఘటనపై కంగనా సోషల్ మీడియా వేదికగా మిగతా 2లో..

## తేలని ఎమ్మెల్సీ ఫలితం

- మొదటి ప్రాధాన్యతలో ఎవరికీ దక్కని గెలుపు
- అధికారంలో ఉన్నా సరిపడా ఓట్లు సాధించని మల్లన్న
- గెలవాలంటే కావాల్సిన ఓట్లు 1,55,095
- మల్లన్నకు 1,22,813 ఓట్లు.. రాకేశ్‌రెడ్డికి 1,04,248
- నేడు రెండో ప్రాధాన్యతలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల విజేత వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ:

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం రెండో ప్రాధాన్యత ఓట్లతోనే తేలనుంది. మొదటి ప్రాధాన్యత ఓట్లలో గెలుపునకు సరిపడా ఓట్లు ఎవరికీ రాలేదు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అత్యధిక మిగతా 2లో..



## ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

- పోలీస్ వ్యవస్థ నిస్తేజంగా మారింది
- ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ ఆవేదన

నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-మే6:

ఎపిలో కొత్త ప్రభుత్వం ఏర్పడక ముందే తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాక ముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ,ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను మిగతా 2లో..

## మన విశ్వసనీయతే పునర్వైభవానికి పునాది: వైఎస్ జగన్

- జగన్‌ను కలిసిన గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు
- పార్టీ శ్రేణులకు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశం..



నేటి ఫోకస్ న్యూస్, అమరావతి:

వైఎస్సార్‌సీపీ విశ్వసనీయతే పార్టీ పునర్వైభవానికి పునాదిగా నిలుస్తుందని, గత ఐదేళ్ల సుపరిపాలనను రాబోయే పాలనతో ప్రజలు కచ్చితంగా బేరీజు వేసుకుంటారని పలువురు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట మీద నిలిచిన పార్టీగా వైఎస్సార్ సీపీకి ప్రజల మనసులో ఎప్పటికీ చోటు ఉంటుందని, పార్టీ పునర్ మిగతా 2లో..

# ఇక సింగరేణిని పరుగులు పెట్టిద్దాం


(మొదటి పేజీ తరువాయి..)

అందించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు రంగంతో పోటీ పడేలా మన సామర్థ్యాలను, ఆలోచనా విధానాలను మార్చుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి వ్యాపార విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని.. అందరు అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగాసకాలంలో నిర్వహించగలిగితే సంస్థను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెట్టవచ్చని సీఎండీ ధీమా వ్యక్తం చేశారు. సంస్థ చేపట్టిన ప్రాజెక్టులు, కొత్త కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి 25కు పైగా శాఖల అధిపతులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఉత్పత్తి, రవాణాలపైనే నెలవారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందని.. ఇకపై ఇతర విభాగాల పనితీరుపైనా నెలవారీగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని సీఎండీ బలరాం తెలిపారు. ఆయా విభాగాలకు అప్పగించిన పనుల పురోగతిని నెలవారీగా తెలుసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పని గంటల వినియోగంతోపాటు మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, లక్ష్య సాధన పట్ల నిర్లక్ష్యం చూపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఆయా విభాగాల పనితీరులో మెరుగుదల కనిపించకపోయినా.. అప్పగించిన పనులను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అదే సమయంలో సంస్థ ఉన్నతికి అంకిత భావంతో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఉత్పత్తితోపాటు సంక్షేమం, రక్షణకు యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రక్షణ విషయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగానికి ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎండీ గుర్తు చేశారు. కంపెనీ అభివృద్ధికి ఇచ్చే మంచి సూచనలను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి..)

మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మియాపూర్, శేరిలింగంపల్లి, రాయదుర్గం, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, బాలానగర్, సికింద్రాబాద్, హబ్సీగూడ, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్‌నగర్‌లో వాన పడింది. దీంతో ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ రాత్రి, రేపు కూడా హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# కంగనకు చెంపదెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

స్పందించారు. "ఎయిర్‌పోర్ట్‌లో సెక్యూరిటీ చెక్‌ను పూర్తిచేసుకుని లోపలికి వెళ్తుంటే మహిళా కానిస్టేబుల్ హఠాత్తుగా ఎదురొచ్చి చెంప చెళ్లుమనిపించింది. తర్వాత దూషించింది. ఎందుకని అడిగితే రైతులకు మద్దతుగా ఆ పని చేశా అని చెప్పింది. పంజాబ్‌లో ఉగ్ర, హింసాత్మక ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి" అని కంగనా అన్నారు. ఢిల్లీకి చేరుకున్నాక సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కలిసి జరిగింది వివరించారు.

# మెగాస్టార్ ఇంట్లో సందడి

- అన్నయ్య ఆశీర్వాదం తీసుకున్న పవన్ కళ్యాణ్
- పాదాభివందనం చేసి ఆలింగనం చేసుకున్న తమ్ముడు
- కేక్ కట్‌చేసి.. బాణాసంచాతో స్వాగతించిన ఫ్యామిలీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్6:**

మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో జనసేన విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తమ్ముడు గెలవడంతో కుటుంబం అంతా ఆనందలో మునిగితేలింది. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. తమ్ముడు పవన్ అన్న చిరంజీవి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. చిరు కూడా తమ్ముడిని ఆలింగనం చేసుకుని అబినందించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని చిరంజీవి నివాసానికి తన భార్య, కొడుకుతో కలిసి పవన్ వెళ్లారు. ఈ సందర్భంగా పవన్‌కు మెగా ఫ్యామిలీ గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. ఎమ్మెల్యేగా గెలిచాక తొలిసారి పవన్, చిరంజీవి దగ్గరకు వచ్చారు. పవన్ కు పూలమాల వేసి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు చిరంజీవి. కేక్ కట్ చేసి మెగా ఫ్యామిలీ సెలబ్రేట్ చేసుకున్నారు. జనసేన కార్యకర్తులు, అభిమానులు పెద్ద ఎత్తున చిరంజీవి నివాసానికి చేరుకుని టపాసులు కాల్చారు. ఈ సెలబ్రేషన్స్ కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. జూన్ 4న మంగళవారం వెలువడిన ఏపీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఈ ఎన్నికల్లో 164 అసెంబ్లీ స్థానాలతోపాటు 21 ఎంపీ సీట్లను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కూటమి విజయంలో పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో నాగబాబు కూడా పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్ కుంభకోణంలో మోదీ, షా: రాహుల్ గాంధీ



**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ:**

దేశంలో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌కుంభకోణంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలంటూ వారిచ్చిన సలహాలు నమ్మి రిటైల్ ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు పోగొట్టుకున్నారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఫేక్' ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదలైన రోజు స్టాక్ మార్కెట్ సూచీలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ నెల 4న ఎన్నికల అసలు ఫలితాలు వెల్లడయ్యాక సూచీలు ఒక్కసారిగా కుప్పకూలాయని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో మోదీ, అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ గురించి మాట్లాడారని, షేర్లు కొనాలంటూ ప్రజలకు సూచించారని చెప్పారు. స్టాక్ మార్కెట్లు, షేర్ల గురించి ప్రధానమంత్రి, హోంమంత్రి బహిరంగంగా మాట్లాడడం దేశంలో ఇదే మొదటిసారి అని గుర్తుచేశారు. ప్రధానమంత్రి, హోంమంత్రి చేసే పని స్టాక్ మార్కెట్ సలహాలు ఇవ్వడమేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇన్వెస్ట్‌మెంట్ సలహాలు ఎందుకిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు లెక్క తప్పుతాయని బీజేపీ నేతలకు ముందే తెలుసని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 220 సీట్ల వరకు వచ్చే అకాశం ఉందని అంతర్గత అధికారిక సర్వేలో తేలిందన్నారు. 200 నుంచి 220 సీట్లు వస్తాయంటూ నిఘా సంస్థలు మోదీ ప్రభుత్వానికి నివేదించాయని తెలిపారు. ఇదంతా తెలిసి కూడా 5 కోట్ల కుటుంబాలకు పెట్టుబడి సలహాలు ఎందుకిచ్చారని మోదీ, అమిత్ షాపై రాహుల్ మండిపడ్డారు.

**రిటైల్ ఇన్వెస్టర్లను ముంచేశారు..**

షేర్ల విలువను తారుమారు చేసిన ఆరోపణలపై సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో మోదీ, అమిత్ షా స్టాక్ మార్కెట్ పెట్టుబడి సలహాలను ఇచ్చారని రాహుల్ పేర్కొన్నారు. తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదల చేసిన వారికి, బీజేపీకీ, ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు ఒక్కరోజు ముందు పెట్టుబడి పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనుక భారీ కుట్ర ఉందన్నారు. మోదీ, అమిత్ షా సలహాలను విశ్వసించి పెట్టుబడిన పెట్టిన భారత రిటైల్ ఇన్వెస్టర్ల సంపదను కొందరు బడాబాబులు కాజేశారని ఆరోపించారు. ఇన్వెస్టర్లను ముంచేసి రూ.వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. మోదీ, అమిత్ షాతోపాటు తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకటించిన వారిపై దర్యాప్తు జరపాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లోకి 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

(మొదటి పేజీ తరువాయి..)

అంతా బాగుంటే ఈ నెలలోనే భారీగా మార్పులు ఉండొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి ఇలాంటివారిని ఉద్దేశించే సీఎం రేవంత్ బుధవారం నర్మగర్భ వ్యాఖ్యలు చేశారని చెబుతున్నారు.బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నేతలు, ఎమ్మెల్యేల ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని, కమలం పార్టీకి ఓట్లు మళ్లేలా చేయడంతో ఏడు ఎంపీ సీట్లలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ లాంటి పార్టీలో కొనసాగే విషయమై 'ఆత్మప్రబోధానుసారం' నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కాగా.. 'మరికొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చేది నేనే' అంటూ ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పుకొంటున్నారు. ఆయన కాంగ్రెసలోకి వెళ్తారని అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇలాంటివారు 10 మందిపైగా కాంగ్రెసతో టచ్‌లో ఉన్నారని తెలిసింది. కాగా, ఎవరిని తీసుకోవాలి? ఎవరిని తీసుకోవద్దు? అనే అంశంపై సీఎం రేవంత్ స్పష్టతతో ఉన్నారు. అందరినీ చేర్చుకుంటూ పోతే, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి గురించి సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని, తద్వారా చెడ్డ పేరు వస్తుందని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలోకి మారే యోచనలో ఉన్న ఎమ్మెల్యేల్లో ఎక్కువమంది జీహెచ్ఎంసీకి చెందినవారే. టీడీపీలో ఉండగా రేవంత్‌తో కలిసి పనిచేసి, బీఆర్ఎసలోకి వెళ్లినవారు, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎసలోకి మారినవారు ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 సీట్లు నెగ్గగా అందులో 16 జీహెచ్ఎంసీ పరిధివే. వీరిలోనే కొంతమంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. నెలాఖారుకల్లా వీరు పార్టీ మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# తేలని ఎమ్మెల్సీ ఫలితం



(మొదటి పేజీ తరువాయి..)

అంతా బాగుంటే ఈ నెలలోనే భారీగా మార్పులు ఉండొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి ఇలాంటివారిని ఉద్దేశించే సీఎం రేవంత్ బుధవారం నర్మగర్భ వ్యాఖ్యలు చేశారని చెబుతు న్నారు.బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నేతలు, ఎమ్మెల్యేల ఆత్మగౌ రవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని, కమలం పార్టీకి ఓట్లు మళ్లేలా చేయడంతో ఏడు ఎంపీ సీట్లలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ లాంటి పార్టీలో కొనసాగే విషయమై 'ఆత్మప్రబోధానుసారం' నిర్ణయం తీసుకో వాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాం శంగా మారాయి. కాగా.. 'మరికొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చేది నేనే' అంటూ ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పుకొంటున్నారు. ఆయన కాంగ్రెసలోకి వెళ్తారని అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇలాంటివారు 10 మందిపైగా కాంగ్రెసతో టచ్‌లో ఉన్నారని తెలిసింది. కాగా, ఎవరిని తీసుకోవాలి? ఎవరిని తీసుకోవద్దు? అనే అంశంపై సీఎం రేవంత్ స్పష్టతతో ఉన్నారు. అందరినీ చేర్చుకుంటూ పోతే, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి గురించి సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని, తద్వారా చెడ్డ పేరు వస్తుందని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలోకి మారే యోచనలో ఉన్న ఎమ్మెల్యేల్లో ఎక్కువమంది జీహెచ్ఎంసీకి చెందినవారే. టీడీపీలో ఉండగా రేవంత్‌తో కలిసి పనిచేసి, బీఆర్ఎసలోకి వెళ్లినవారు, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎసలోకి మారినవారు ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 సీట్లు నెగ్గగా అందులో 16 జీహెచ్ఎంసీ పరిధివే. వీరిలోనే కొంతమంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. నెలాఖారుకల్లా వీరు పార్టీ మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం' అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు కేవలం 11 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఇక తెలుగుదేశం పార్టీ 135 స్థానాల్లో అఖండ విజయంతో అధికారం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఏకంగా 164 స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో ఓటమిని అంగీకరిస్తూ జగన్ సీఎం పదవికి రాజీనామా చేసేశారు. ఇక ఈనెల 12న రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

# నేటినుంచి ప్రజావాణి

- యధావిధిగా అర్జీల స్వీకరణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్6:**

ప్రజావాణి యధావిధిగా శుక్రవారం పునఃప్రారంభం కానుంది. లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా పడింది. అయితే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

# మన విశ్వసనీయతే పునర్వైభవానికి పునాది: వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి..)

వైభవానికి ఇదే గట్టి పునాది అని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, పలువురు ఎమ్మెల్సీలు, నేతలు గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలసి ఫలితాలపై ఒక్కొక్కరూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన ప్రభుత్వ పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మేనిఫెస్టో హామీలను 99 శాతానికిపైగా అమలు చేయడంతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తమైంది. రాష్ట్రంలో ప్రతి కుటుంబం జీవన ప్రమాణాలు పెంపొందేలా వైఎస్ జగన్ చేసిన విశేష కృషి కచ్చితంగా ప్రజల మనసుల్లో నిలిచిపోతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజల జీవితాలను మార్చే దిశగా గొప్ప అడుగులు వేశాం. ప్రతి గడపకూ మంచి చేశాం. పార్టీ కచ్చితంగా పునర్ వైభవం సాధిస్తుందని మాకు గట్టి విశ్వాసం ఉంది. రాజకీయ ఒత్తిళ్లకు ఈసీ తలొగ్గడం, కొందరు పోలీసు అధికారులు కుట్రల్లో కుమ్మక్కు కావడం, ఈవీఎంల మేనేజ్‌మెంట్‌పై అనుమానాలు, పోలింగ్ బూత్‌ల వద్ద మన ఓటర్లను కట్టడి చేయడంతో సీట్లు గణనీయంగా తగ్గినా వైఎస్సార్‌సీపీకి 40 శాతం ఓట్లు రావడం వెనుక ఐదేళ్ల పాటు వైఎస్ జగన్ చేసిన కృషి ఉంది. గత ఐదేళ్లలో అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే కనిపిస్తున్నాయి. మేమంతా నిస్సంకోచంగా మళ్లీ ప్రజల్లోకి వెళ్తాం. గడచిన ఐదేళ్లు సుపరిపాలనకు ఒక గీటురాయిలా నిలుస్తాయి. కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు తీరుపై కచ్చితంగా ప్రజలు దృష్టి సారిస్తారు.

**ఎన్నికల తీరుపై అనుమానాలు..**

ఎన్నికలు జరిగిన తీరుపై పలువురు నేతలు జగన్ వద్ద అనుమానాలు వ్యక్తం చేశారు. పార్టీకి గట్టి పట్టున్న గ్రామాల్లో సైతం ఓట్లు రాకపోవడం సందేహించాల్సిన అంశమని, ఈవీఎంల వ్యవహారంపై పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడిన తరువాత ఎన్నికల్లో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డాయన్నారు. ఈసీ ఒత్తిళ్లకు లొంగిపోయి హడావుడిగా పోలీసు అధికారులను బదిలీ చేసి కూటమికి అనుకూలంగా వ్యవహరించే వారిని నియమించడంతో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేశారని చెప్పారు. పోలీసుల అండతో టీడీపీ నేతలు పోలింగ్ సమయంలో భయానక పరిస్థితులు సృష్టించారన్నారు.

**పార్టీ శ్రేణులకు అండగా నిలవాలి..**

కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాకముందే రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ మూకలు ఉన్మాదంతో స్వైర విహారం చేస్తున్నాయని, పలుచోట్ల దాడులకు తెగబడుతున్నాయని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రస్తావించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ప్రాణాలకు హాని తలపెట్టడమే కాకుండా ఆస్తుల విధ్వంసానికి తెగబడుతున్నాయన్నారు. దీనిపై వెంటనే స్పందించిన వైఎస్ జగన్ పార్టీ శ్రేణులకు అండగా నిలిచి భరోసా కల్పించాలని నాయకులను ఆదేశించారు. పార్టీ తరపున న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే ప్రక్రియ మొదలైందని తెలిపారు. ఈ ఘటనలను రాష్ట్రపతి, గవర్నర్ దృష్టికి తెచ్చి పార్టీ తరపున ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, వైస్ చైర్మన్ జకియా ఖానమ్, నూతనంగా గెలిచిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, తాటిపత్రి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ఎంపీలు మద్దిల గురుమూర్తి, తనూజ రాణి తదితరులున్నారు. ఎమ్మెల్సీలు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, రూహుల్లా, మాజీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, విడదల రజని, పేర్ని నాని, ఉషా శ్రీచరణ్, కె.నాగేశ్వరరావు, వెలంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్‌మోహన్‌రావు, కైలే అనిల్ కుమార్, పార్టీ నాయకులు దేవినేని అవినాష్, ఉప్పాల రాము, మాజీ ఎంపీ కేశినేని నాని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రం కోసం పనిచేద్దాం

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి
- కేంద్రంతో సఖ్యంగా ఉంటూనే పనులు రాబట్టాలి
- ఇకనుంచి మారిన చంద్రబాబును చూస్తారు
- ఎంపిలకు నిరంతరం అందుబాటులో ఉంటా
- కొత్తగా ఎన్నికైన ఎంపిలతో చంద్రబాబు సమావేశం



**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-జూన్6:**

మనమంతా కలసి పని చేస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడదామని టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం కోసం ఎంపిలంతా కేంద్రంతో ఎప్పుడూ పోరాడుతూనే ఉండాలన్నారు. అలాగే తానూ ఎంపిలతో నిరంతరం టచ్‌లో ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి నుంచి ఎంపికైన కొత్త ఎంపిలతో సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎంపీలతో చంద్రబాబు మాట్లాడుతూ.. ఇకపై మీరంతా మారిన చంద్రబాబును చూస్తారని అన్నారు. చంద్రబాబు మారరు.. ఎవరి మాట వినరు అనే మాట ఇక వినిపించబోదని అన్నారు. ఇకపై తనను ఎంపీలు తరచూ కలుస్తూ ఉండాలని కోరారు. ఎంత బిజీగా ఉన్నా పక్కకు వచ్చి మరీ ఎంపీలతో మాట్లాడతానని అన్నారు. రాష్ట్రంలో ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండబోదని.. పూర్తి రాజకీయ పాలన తెస్తామని అన్నారు. ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు. ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు. చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు.. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలందరూ తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మీతో మాట్లాడతాను. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు - అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకపై ప్రతి అంశాన్ని నేను వింటాను.. నేనే చూస్తాను. ఇకపై రాజకీయ పరిపాలన ఉంటుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేయాలి. అందరూ ఎవరి పరిధిలో వారు పనిచేయాలి. ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు పడిన ఇబ్బందులు నాకు చాలా మనోవేదన కలిగించాయి -నేతలు, కార్యకర్తల కష్టం, త్యాగం, కృషి వల్లే ఇవాళ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈనెల 12 ప్రమాణ స్వీకారం చేస్తా. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. ఎన్నికల్లో గెలిచినందుకు వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రివర్గ కూర్పు.. తెదేపాకు ఉన్న ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు పార్టీ ఎంపీలతో చంద్రబాబు శుక్రవారం దిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి వారితో కలిసి హాజరుకానున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైకాపా ఎంపీలు జగన్ కేసుల మాఫీ అజెండాతోనే దిల్లీలో పైరవీలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్న చంద్రబాబు.. అందుకు తగ్గట్టుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలి, ఆ తర్వాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుంది అని గుర్తించాలన్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరూ అనుకోవద్దని అన్నారు. సీఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించానని, వచ్చేందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అందుబాటులో ఉన్న పలువురు ఎంపీలు ఉండవల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఇతర ఎంపీలు జూమ్ కాల్ ద్వారా టీడీపీపీలో పాల్గొన్నారు. ఎంపీలు అందరికీ చంద్రబాబు నాయుడు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. రేపటి ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి కూటమిలో భాగమైన టీడీపీ ఎంపీలు అంతా హాజరవ్వనున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న ఎంపీలు నేటి రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు. పార్లమెంటరీ భేటీ తర్వాత టీడీపీ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. మోదీ, చంద్రబాబు, పవన్ కృషి వల్లే భారీ విజయం నమోదైందని అన్నారు. తెలుగు ప్రజల్లో ఉన్న కసి కూడా భారీ విజయానికి కారణం అన్నారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో ప్రయాణిస్తున్నామని అన్నారు. ఎన్డీఏ కూటమికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు కావాల్సి ఉందని అన్నారు. సమావేశానికి అందుబాటులోని లేని ఎంపిలు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## చంద్రబాబుకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మే6:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని రేవంత్ ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యలను పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి 135, జనసేన 21, వైఎస్ఆర్ సిపి 11, బిజెపి 8 సీట్లలో గెలిచిన విషయం తెలిసిందే. 175 సీట్లకు ఎన్ డిఎ కూటమి 164 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

## వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు..

**నేటి ఫోకస్ న్యూస్, నంద్యాల-జూన్6:**

నంద్యాలలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో కురిసిన వానకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంజామల వద్ద పాలేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. కోయిలకుంట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు వంతెన పైనుంచి వాగులో ఒకవైపు ఒరిగింది. ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ బస్సును నిలిపివేశారు. 25 మంది ప్రయాణికులు బస్సులో నుంచి క్షేమంగా కిందికి దిగారు.

## పత్తి సాగుకే ఆసక్తి

- తొలకరి కోసం రైతుల ఎదురు చూపులు
- సోయాతో నష్టాస్తాయన్న భావన

**నేటి ఫోకస్ న్యూస్, ఆదిలాబాద్-జూన్6:**

ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. అందుకే పత్తి విత్తనాలకు డిమాండ్ పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది పత్తి పంటనే సాగు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావి స్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీ యంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు.

అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

## సిఎస్ జవహర్ రెడ్డి ఔట్

- సెలవుపెట్టి వెళ్లిపోయినట్లు సమాచారం
- సెలవుపై వెళ్లిన ఆర్థికశాఖ కార్యదర్శి రావత్
- సలహాదారుల రాజీనామాలకు ఆదేశాలు
- డిప్యుటేషన్ అధికారులపై నిర్ణయం పెండింగ్



**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-మే6:**

ఎపిలో ప్రభుత్వం ఏర్పాటుకు ముందే పలు కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్ఆనయి. సెలవుపై వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది. దీంతో ఆయన సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఈ నెలాఖరును ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ కూడా సెలవుపై వెళ్లారు. అనారోగ్య కారణాలతో లీవ్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో వెంటనే కొత్త సీఎస్‌ను నియమించే అవకాశముంది. మరోవైపు ఇప్పటికీ రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. త్వరలో మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఎఎస్ అధికారుల పోస్టింగ్‌లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్‌ను నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్ గత ప్రభుత్వంలో కొన్ని రోజులు అదనపు సీఎస్‌గా వ్యవహరించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పని చేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటీ మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఇదిలావుంటే బుధవారం చంద్రబాబును సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 12న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. మరోవైపు జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన పలువురు కీలక ఐఏఎస్ అధికారులు సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఇక గత ప్రభుత్వంలో సీఎస్ జవహర్ రెడ్డి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో ఆయన కుమారుడు ప్రమేయం ఉన్నట్లు జనసేన పార్టీ నాయకుడు మూర్తి యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆ విమర్శలకు సీఎస్ జవహరెడ్డి సైతం స్పందించారు. అనంతరం విశాఖ వేదికగా జరిగిన భూ కుంభకోణంపై సీఎస్ జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ పలు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ సీఎస్ జవహరెడ్డికి సవాల్ విసిరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం రానున్న దృష్ట్యా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రిలీవ్ చేయాలని ఇప్పటికే పలువురు అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారిపై గతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రాష్ట్రంలో టీచర్ల బదిలీలపై ఎన్నికల కోడ్‌కు ముందు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేశారు. ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని డీఈవోలను ఆదేశించారు. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలకు ముందు మొత్తం 1800 మంది టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. సీఎం పేషీలోని కొందరు అధికారుల ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం

- కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం
- తెలంగాణ ప్రజల గండెచప్పుడుగా ఉంటాం
- భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తా చాటుతాం
- ఎపిలో కూటమి గెలుపుతో మంచి రోజులు వచ్చాయి
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్6:**

భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు.. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత్రమే పెరిగింది. తెలంగాణలో చాలా చోట్ల భారాసకు డిపాజిట్లు రాలేదు. రాష్ట్ర ప్రజలు కాషాయ పార్టీకి అండగా నిలబడ్డారు. గతంలో రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరిలో కూడా మేం గెలిచాం. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట ఉన్న మెదక్‌లో విజయం సాధించాం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో భాజపా ప్రశ్నిస్తుంది. అమిత్‌షాపై తప్పుడు కేసు పెట్టారు. హస్తం పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం. ఏపీలో అద్భుతమైన మెజార్టీతో ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలకు కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డిఅన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. ూష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నగర వాసులకు అలర్ట్

- పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్6:**

నగరంలోని పలు ప్రాంతాలకు శుక్రవారం ఉదయం ఆరు నుంచి మరుసటి రోజు ఆరు గంటల వరకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని వాటర్‌బోర్డు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని లింగంపల్లి, పటాన్‌చెరు, ఈఎస్ఐ కమాన్ తదితర ప్రాంతాల్లో ఉన్న 900 ఎంఎం దయా పీఎస్సీ పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు శుక్రవారం ఉదయం ఆరు నుంచి శనివారం ఉదయం ఆరుగంటల వరకు 24 గంటల పాటు జరగనున్నాయి. దీంతో అపరేషన్ మెయింటనెన్స్ 8, 9డివిజన్లలో నీటి సరఫరాలో అంతరాయం కలుగనుందని, పటాన్‌చెరు, ఆర్సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, హఫీజ్ పేట్, డోయెన్స్‌కాలనీ, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్, బీహెచ్‌ఈఎల్ ఫ్యాక్టరీ, టౌన్‌షిప్, హెచ్‌సీయూ, పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతవాసులకు అంతరాయం తలెత్తుందని అధికారులు తెలిపారు.

## కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-మే6:**

ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## పల్టీలు కొట్టిన కారు

- ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్6:**

సికింద్రాబాద్ క్లబ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గురువారం సికింద్రాబాద్ క్లబ్ వద్ద రెడ్ సిగ్నల్ పడింది. ఆ తొందరలో డ్రైవర్.. కారును వేగంగా ముందుకు నడిపారు. అయితే మరోవైపు గ్రీన్ సిగ్నల్ పడడంతో మరో కారు ముందుకు వచ్చింది. దీంతో వేగంగా వచ్చిన కారు.. అడ్డు వచ్చిన కారును వేగంగా ఢీ కొట్టింది. దాంతో కారు మూడు పల్టీలు కొట్టి.. డివైడర్ల మీదగా పక్కకు పడిపోయింది. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు, వాహదారులు వెంటనే స్పందించి.. కారులోని ప్రయాణికులకు బయటకు తీశారు. ఇక ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసమైనాయి. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ క్రమంలో సికింద్రాబాద్ క్లబ్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఆరు నెలల్లోనే కాంగ్రెస్ విఫలం

- బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్6:**

తెలంగాణలో కాంగ్రెస్ ఆరు నెలల పాలన విఫలమైందని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల విషయంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌కు చేతకాక బీఆర్ఎస్ మీద ఆరోపణలు చేస్తున్నారు. కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు తేడా ఉందన్నారు. రేవంత్ రెడ్డికి వచ్చిన ఓట్లలో 24 వేలు బీజేపీకి వెళ్లాయి. సీఎం సొంత జిల్లాలో బీజేపీని గెలిపించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుకు వచ్చిన ఓట్లు ఎవరికి పడ్డాయి. 18 నుంచి 20 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సీట్లలో ఓట్లు ఎందుకు తగ్గాయి. రేవంత్ రెడ్డి పరిపాలన బాగుంటే 16 సీట్లు గెలిచేవాళ్లు కదా..? రేవంత్ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ ఓడిపోయింది. ప్రజల తీర్పుని శిరసావహిస్తాం. కాంగ్రెస్ నేతలు ఎందుకంత మిడిసిపడుతున్నారు. బీజేపీకి అవయవదానం చేసింది కాంగ్రెస్ మంత్రులు. ఇచ్చిన గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు.

## బీజేపీని నిలబెట్టిన రంగారెడ్డి

- అనూహ్యంగా ఎంపి ఎన్నికల్లో బలోపేతం

**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి-జూన్6:**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు బీజేపీకి కలిసిరాగా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఆశలు గల్లంతు చేశాయి. అనూహ్యంగా పార్లమెంట్ ఎన్నికలతో బిజెపి పుంజుకుంది. చేవెళ్ల, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్‌ను బీజేపీ తుక్కుతుక్కుగా ఓడించింది. దశాబ్దకాలం కిందట జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ ఎలా పతనమైందో అచ్చం అలానే ఇపుడు బీఆర్ఎస్ పరిస్థితి మారింది. ఒకప్పుడు ఉమ్మడి జిల్లాను కంచుకోటగా మలుచుకున్న టీడీపీ 2014 ఎన్నికల తర్వాత కోలుకోని విధంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో టీడీపీకి 8 అసెంబ్లీ స్థానాలు లభించాయి. తర్వాత టీడీపీ క్రమేపీ బలహీనపడి కోలుకోలేదు. ఇపుడు బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలానే కనిపిస్తోంది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ 10 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ రోజు రోజుకూ బలహీనపడుతోంది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ తేలిపోయింది. కనీవిని ఎరుగని రీతిలో ఆరు నెలల కాలంలోనే గణనీయంగా ఓటు బ్యాంకు కోల్పోయింది. కనీసం రెండో స్థానం కూడా బీఆర్ఎస్‌కు దక్కలేదు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ రెండు పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ 11.66లక్షల ఓట్లు కోల్పోవడం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ కంటే కేవలం 4.8లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. ఈ 4.8లక్షల ఓట్లే రాష్ట్రంలో అధికారం తారుమారు కావడానికి కారణమయ్యాయి. అలాంటిది ఉమ్మడి జిల్లాలోనే ఇపుడు బీఆర్ఎస్ ఆరు నెలల కాలంలో దీనికి రెట్టింపు కంటే అధికంగా ఓట్లు కోల్పోవడం చూస్తే భవిష్యత్తులో బీఆర్ఎస్ కోలుకునే అవకాశాలు అంతంతమాత్రమేనని చెప్పాలి. అధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో మూడోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్?కు 40.85శాతం ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 35.2 శాతం ఓట్లు, బీజేపీకి 19.37 శాతం ఓట్లు వచ్చాయి. తాజాగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎ?సకు 10.80 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్?కు 38.44 శాతం ఓట్లు రాగా బీజేపీకి అనూహ్యంగా 48.77 శాతం ఓట్లు వచ్చాయి.

# పవన్ కళ్యాణ్ న్యూ జర్నీపై అకీరా వీడియో..

## వైరల్: సోషల్ మీడియాలో విడుదల చేసిన రేణూదేశాయ్

**ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో** పవన్ కళ్యాణ్ అఖండ విజయాన్ని సాధించడంతో మెగా ఫ్యామిలీ అంతా సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో పవన్ కుమారుడు అకీరా ఎడిట్ చేసిన వీడియోను రేణూ దేశాయ్ పంచుకోగా వైరల్‌గా మారింది. నెటిజన్లంతా కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'కొన్ని వారాల క్రితం వాళ్ల నాన్న కోసం అకీరా నందన్ చేసిన ప్రత్యేక వీడియో ఇది. పవన్‌పై తనకున్న ప్రేమకు ఇది నిదర్శనం. తన తండ్రి విజయంపై అకీరా ఎంతో ఆనందంగా, గర్వంగా ఉన్నాడు' అని రేణు దేశాయ్ దీనికి క్యాప్షన్ పెట్టారు. 'ఖుషి' నుంచి 'భీమ్లానాయక్' వరకు పవన్ చేసిన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులతో దీన్ని ఎడిట్ చేశారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుండగా 'గూస్‌బంప్స్ వస్తున్నాయంటూ' నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'ఎమ్మెల్యే గారి అబ్బాయి చేసిన వీడియో బాగుంది' అని ఒకరు కామెంట్ చేయగా.. 'ఇప్పటి వరకు చూసిన వాటిల్లో ఇదే బెస్ట్ వీడియో' అని మరో అభిమాని పేర్కొన్నారు.




# విజయ్ దేవరకొండతో సాయిపల్లవి

విజయ్ దేవరకొండతో సాయిపల్లవి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. సాయిపల్లవి సినిమాల విషయంలో వేగం పెంచింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' చేస్తూనే హిందీలో రెండు భారీ ప్రాజెక్ట్‌లు చేస్తోంది. అలాగే తమిళంలో 'అమరన్'లో నటిస్తోంది. అయితే ఇప్పుడామె కొత్తగా మరో కథ విన్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దీన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం నాయికగా సాయిపల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. సినిమా విషయంలో ఆమె సానుకూలంగా ఉందని సమాచారం. దీన్ని వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# కాంచన-4

## అనౌన్స్ చేసిన రాఘవ లారెన్స్..



తమిళం నుంచి వచ్చిన బ్లాక్‌బస్టర్ హారర్ చిత్రాలలో కాంచన ఫ్రాంచైజీ ఒకటి. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాలు సూపర్ హిట్ అందుకున్నాయి. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు రాఘవ లారెన్స్. ఈ సందర్భంగా పోస్టర్‌ను కూడా విడుదల చేశాడు. ఇక రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.



# డబుల్ ఇస్మార్ట్ పూర్తిలో రామ్..

**టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్** స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం ఒక మంచి కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఎ÷‌-లాప్‌గా నిలిచింది. ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నాడు రామ్. ఇప్పటికే హరీశ్ హరీష్ శంకర్‌తో ఒక సినిమా చేయబోతున్న రామ్ మరోవైపు నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి డిజిటల్ ఎంట్రీకి రెడీ అవుతున్నాడు. ఇక ఇవి కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రామ్ లైన్‌లో పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్‌తో రామ్ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ఈ గ్యాప్‌ను రామ్ త్రివిక్రమ్‌తో ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. రామ్ సొంత నిర్మాణ సంస్థ స్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.